తొక్కించుకుపోండి.. ఆపేదెవరో చూస్తా..

- టీడీపీ మండపేట ఎమ్మెల్యే అభ్యర్థి వేగుళ్ల అనుచిత వ్యాఖ్యలు
- వైఎస్సార్ సీపీ ప్రచార రథం ఫ్లెక్సీ చించేసిన మద్దతుదారులు
- మెర్నిపాడులో ఉద్రిక్త పరిస్థితులు
- జోగేశ్వరరావు చర్యలతో ఆందోళనకు దిగిన గ్రామస్తులు
- పరిస్థితిని చక్కదిద్దిన పోలీసులు


టీడీపీ కార్యకర్తలు చింపేసిన వైఎస్సార్ సీపీ ప్రచార వాహనం ఫ్లెక్సీ

మండపేట: రౌడీరాజ్యం.. గూండా రాజ్యం అంటూ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులుపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తున్న టీడీపీ మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు తన నిజ స్వరూపాన్ని బయట పెట్టారు. మండలంలోని మెర్నిపాడు ఎన్నికల ప్రచారంలో 'ఎదురుగా ఉన్న అధికార పక్షం ప్రచార రథాన్ని తొక్కించుకుపోండి.. ఎవడు అడ్డు వచ్చి ఆపుతాడో నేను చూస్తా' అంటూ అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్యే వేగుళ్ల వ్యాఖ్యలపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తం అవుతోంది. దీంతో స్థానికులు ఆందోళనకు దిగారు. మండలంలోని మెర్నిపాడు గ్రామంలో బుధవారం చోటుచేసుకున్న ఈ ఘటన వివరాలిలా ఉన్నాయి. వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచార రథం ఈ గ్రామంలో తిరుగుతోంది. అదే సమయంలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన వేగుళ్ల జోగేశ్వరరావు ఎన్నికల ప్రచారం కోసం అదే గ్రామానికి వచ్చారు. ఎదురుగా వైఎస్సార్ సీపీ ప్రచార రథం కనిపించడంతో ఆయన విచక్షణ కోల్పోయారు. వాస్తవానికి వేగుళ్ల ప్రచార రథానికి వైఎస్సార్ సీపీ ప్రచార రథం ఏమాత్రం అడ్డుగా లేదు. అయినప్పటికీ కొందరు టీడీపీ కార్యకర్తలు ఆటోపై పడి ఫ్లెక్సీలు చింపివేశారు. అయితే ఆటో డ్రైవర్ స్థానికుడు కావడంతో ఇదేం దౌర్జన్యం అంటూ టీడీపీ కార్యకర్తలను నిలదీశాడు. ఈ దశలో టీడీపీ కార్యకర్తలకు ఆటో డ్రైవర్‌కు మధ్య వాగ్వాదం తలెత్తింది. ఇలాంటి తరుణంలో నాలుగు మంచి మాటలు చెప్పి ఇద్దరినీ శాంత పరచాల్సిన ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అలా వ్యవహరించలేదు. టీడీపీ కార్యకర్తలను సమర్థిస్తూ 'తొక్కించుకుపోండి.. ఆపేదెవడో నేనూ చూస్తా' అంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. దాంతో ఆటో డ్రైవర్‌కు మద్దతుగా చుట్టుపక్కల వారు టీడీపీ ఎన్నికల ప్రచార రథం ఎదుట ఆందోళనకు దిగారు. 'తొక్కించుకుపోండి మీరూ కూడా మా గ్రామం నుంచి బయటకు ఎలా వెళ్తారో చూస్తాం' అంటూ ఆందోళన వక్తం చేశారు. వివాదం కాస్తా పెద్దది కావడంతో గ్రామంలో ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. విషయం తెలుసుకున్న మండపేట రూరల్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఇరు వర్గాలనూ శాంతింపజేసి, అక్కడి నుంచి పంపించి వేశారు. ఎమ్మెల్యే వేగుళ్ళ తీరుపై మెర్నిపాడు గ్రామస్తులు మండి పడుతున్నారు. ప్రశాంతతకు మారుపేరైన తమ గ్రామంలో గొడవలను రెచ్చగొట్టేలా ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నెల 13న జరగబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే వేగుళ్లకు తగిన గుణపాఠం చెప్పాలని చర్చించుకోవడం గమనార్హం.

బీసీల ఆత్మ బంధువు సీఎం జగన్

- వైఎస్సార్ సీపీ పాలనలో శెట్టిబలిజలకు గుర్తింపు
- చెల్లూరు సదస్సులో రాజ్యసభ సభ్యుడు బోస్


చెల్లూరులో జరిగిన శెట్టిబలిజల ఆత్మీయ సదస్సులో సమైక్యతను చాటుతున్న రాజ్యసభ సభ్యుడు బోస్, ఎమ్మెల్సీలు సూర్యనారాయణరావు, త్రిమూర్తులు

రాయవరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బీసీలకు ఆత్మ బంధువని రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్ అన్నారు. రాయవరం మండల శెట్టిబలిజ సామాజికవర్గ ఆత్మీయ సదస్సు మండలంలోని చెల్లూరులో సర్పంచ్ పాలిక రాఘవ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న బోస్ మాట్లాడుతూ టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు బీసీల ద్రోహి అన్నారు. బీసీలను న్యాయమూర్తులుగా రాష్ట్రంలో నియమించవద్దని కేంద్రానికి లేఖ రాసిన ఘనుడన్నారు. ఈ విషయాలను తెలుసుకున్న ఉత్తరాది రాష్ట్రాల ప్రజా ప్రతినిధులు తన వద్ద ఆశ్చర్యాన్ని వ్యక్తం చేసి, చంద్రబాబు రాజకీయ కుతంత్రాలకు విస్తుపోయారన్నారు.

పదవులలో బీసీలకు ప్రాధాన్యం

ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు మాట్లాడుతూ బీసీలకు అధికంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పదవులు కట్టబెట్టిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు మాట్లాడుతూ రాష్ట్రంలో బలహీన వర్గాలకు వైఎస్సార్ సీపీ పాలనలోనే గుర్తింపు లభించిందన్నారు. జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సిన చారిత్రక అవసరం ప్రజలందరిపై ఉందన్నారు. గౌడ, శెట్టిబలిజ సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు పాలిక శ్రీను, వైఎస్సార్ సీపీ నాయకుడు పితాని బాలకృష్ణ మాట్లాడుతూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో శెట్టిబలిజ సామాజిక వర్గానికి చెందిన పిల్లి సుభాష్‌చంద్రబోస్‌కు రాజ్యసభ, కుడుపూడి సూర్యనారాయణరావుకు ఎమ్మెల్సీ, చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణకు మంత్రి పదవిని కట్టబెట్టిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కిందన్నారు. శెట్టిబలిజ సామాజిక వర్గీయులు ఏకపక్షంగా వైఎస్సార్ సీపీ అమలాపురం ఎంపీ అభ్యర్థి రాపాక వరప్రసాదరావు, మండపేట అసెంబ్లీ అభ్యర్థి తోట త్రిమూర్తులును భారీ మెజారీతో గెలిపించడం ద్వారా సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రుణం తీర్చుకోవాలన్నారు.

Format C-7

(For political parties to publish in the newspapers, social media platforms & website of the party)

Information regarding individuals with pending criminal cases, who have been selected as candidates, along with the reasons for such selection, as also as to why other individuals without criminal antecedents could not be selected as candidates.(As per the Commission's directions issued in pursuance of the Order dated 13.02.2020 of the Hon'ble Supreme Court in contempt petition(C) no. 2192 of 2018 in WP(C) no. 535 of 2011)

Name of Political Party : YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY
***Name of the Election : GENERAL ELECTIONS-2024**
Name of State/ UT : ANDHRA PRADESH
Name of the Constituency - 38- KAKINADA RURAL.
Name of the candidate - KURASALA KANNABABU.

Sl. No		
1.	Criminal antecedents	
	a. Nature of the offences	143 IPC and Section 30 of police act
	b. Case no.	Cr.69/2019 of karapa police station
	c. Name of the Court	Not Applicable
	d. Whether charges have been framed or not (Yes/No)	Not Applicable
	e. Date of conviction, if any	Not Applicable
	f. Details of punishment undergone, if any	Not Applicable
	g. Any other information required to be given	Final Report was filed before the court as the case is referred as mistake of fact.
2.	The reasons for the selection of the candidate. Selection shall be with reference to the qualifications, achievements and merit of the candidate, and not mere "winnability" at the polls (not more than 100 words)	
3.	Reasons as to why other individuals without criminal antecedents could not be selected as candidates (not more than 100 words)	

Name of the Constituency - 39 - Peddapuram
Name of the candidate - DAVULURI DORABABU

Sl. No		
1.	Criminal antecedents	
	a. Nature of the offences	The offense is that the candidate and some other people formed as unlawful assembly and have organized rally in connection of the general election by violating NCC Rules and 30 police Act without taking prior permission and created nuisance.
	b. Case no.	FIR No. 136 of 2024 of Peddapuram PS (C.C.No.361 of 2024)
	c. Name of the Court	On the file of Additional Judicial First Class Magistrate Peddapuram
	d. Whether charges have been framed or not (Yes/No)	No
	e. Date of conviction, if any	Not Applicable
	f. Details of punishment undergone, if any	Not Applicable
	g. Any other information required to be given	Not Applicable
2.	The reasons for the selection of the candidate. Selection shall be with reference to the qualifications, achievements and merit of the candidate, and not mere "winnability" at the polls (not more than 100 words)	The Candidate has an impeccable record in his constituency in-serving the poor and serving the society at large The candidate has been involved in various benefitting the societies and well aware regarding welfare schemes. He well touched with the people of the constituency.
3.	Reasons as to why other individuals without criminal antecedents could not be selected as candidates (not more than 100 words)	The other candidates if having no without criminal antecedents Could not be selected other than the candidate why because the candidate Krishna DavuluriDorababuis a fit candidate for MLA to the AP Legislative Assembly. The Selected candidate is young and dynamic and dedicated worker to the YSR Congress party and the case lodged against his is politically motivated and false case is foisted against his and there will be no adverse out come against the alleged the accused.

Name of the Constituency - 35 - Tuni
Name of the candidate - DadisettyRamalingeswara Rao

Sl. No		
1.	Criminal antecedents	
	a. Nature of the offences	U/Sec 302 r/w 34 IPC
	b. Case no.	FIR No. 288/2019
	c. Name of the Court	Judicial First Class Magistrate Tuni
	d. Whether charges have been framed or not (Yes/No)	No
	e. Date of conviction, if any	Not Applicable
	f. Details of punishment undergone, if any	Not Applicable
	g. Any other information required to be given	Not Applicable
2.	The reasons for the selection of the candidate. Selection shall be with reference to the qualifications, achievements and merit of the candidate, and not mere "winnability" at the polls (not more than 100 words)	The candidate has done some remarkable work in this constituency which made him extremely popular among common people. The candidate is known for this public service and is available for common people.
3.	Reasons as to why other individuals without criminal antecedents could not be selected as candidates (not more than 100 words)	By virtue of his work for the common man and considering that the cases against him are political motivated, he has been preferred over others. The matter is under trail.

Name of the Constituency -36 - Prathipadu
Name of the candidate - VARUPULA SUBBA RAO

Sl. No		
1.	Criminal antecedents	
	a. Nature of the offences	U/s 143, 290, 286, 171-1 r/w 149 IPC
	b. Case no.	FIR No. 129/2024 A.Annavaram PS
	c. Name of the Court	NA
	d. Whether charges have been framed or not (Yes/No)	No
	e. Date of conviction, if any	Not Applicable
	f. Details of punishment undergone, if any	Not Applicable
	g. Any other information required to be given	Not Applicable
2.	The reasons for the selection of the candidate. Selection shall be with reference to the qualifications, achievements and merit of the candidate, and not mere "winnability" at the polls (not more than 100 words)	The candidate has an impeccable record in his constituency in serving he poor and serving the society at large, the candidate has been involved in various activities benefiting the society
3.	Reasons as to why other individuals without criminal antecedents could not be selected as candidates (not more than 100 words)	The cases are politically motivated and are the preliminary stage.

Sd/- **Lella Appi Reddy,**
State General Secretary
Yuvajana Sramika Rythu Congress Party

సాక్షి
కాకినాడ
గురువారం | 2 | మే | 2024



నిత్యాన్నదాన ట్రస్టుకు రూ.లక్ష విరాళం

సఖినేటిపల్లి: అంతర్వేది లక్ష్మీనృసింహుని ఆలయంలో నిత్యాన్నదాన ట్రస్టుకు వేగేశ్న సూర్యనారాయణరాజు, సీతమ్మ దంపతులు (ఆకివీడు) బుధవారం రూ.లక్ష విరాళం అందజేశారు.



4,650 క్యూసెక్కుల విడుదల

ధవళేశ్వరం: కాటన్ బ్యారేజీ నుంచి మంగళవారం తూర్పు డెల్టాకు 500, మధ్య డెల్టాకు 800, పశ్చిమ డెల్టాకు 3,350 క్యూసెక్కుల నీటిని వదిలారు. బ్యారేజ్ వద్ద 7.55 అడుగుల నీటిమట్టం ఉంది.

గరిష్టం/కనిష్టం
43.0°/25.0°

	గరిష్టం	కనిష్టం
రాజమహేంద్రవరం	43.0	28.0
కాకినాడ	32.5	25.0
అమలాపురం	39.0	26.0

న్యూస్‌రీల్

ఎస్సీ, ఎస్టీ వర్గాలకు కార్పొరేట్ కళాశాలల్లో ఉచిత విద్య



వివరాలు వెల్లడిస్తున్న విద్యాశాఖ అడిషనల్ డైరెక్టర్ మధుసూదన్

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో 525కు పైగా మార్కులు సాధించిన ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన నిరుపేద విద్యార్థులకు ప్రముఖ కార్పొరేట్ కళాశాలల్లో ఇంటర్మీడియెట్ ఉచిత విద్య అందిస్తున్నారు. ఈ మేరకు విద్యాశాఖ అడిషనల్ డైరెక్టర్ మధుసూదన్ బుధవారం కాకినాడలో విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. స్ఫృహ ఎడ్యుకేషనల్ ఎంపవర్‌మెంట్ ట్రస్ట్ ద్వారా ఈ నెల 5వ తేదీ వరకూ ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించి, ఈ నెలలో రాజమహేంద్రవరంలో రాత పరీక్ష నిర్వహించి ప్రతిభ చూపిన వారికి వారు కోరుకున్న ప్రైవేట్ కళాశాలలో ఎంపీసీ లేదా బైపీసీ అడ్మిషన్‌కు ఫీజు చెల్లిస్తామన్నారు. పాత ఉమ్మడి జిల్లాకు చెందిన విద్యార్థులు మాత్రమే అర్హులని, ఇతర వివరాలకు 99595 07507 నంబర్‌లో సంప్రదించవచ్చన్నారు. ఈ సమావేశంలో కాకినాడ జిల్లా ఇన్‌చార్జి ఎం.కూర్మారావు, ఇంటర్నేషనల్ పీస్ కమిటీ సభ్యులు యాంటోనీ గాడ్విన్, గీతం స్కూల్ డైరెక్టర్ సుజ్ఞాన్ పాల్గొన్నారు.

వడగాడ్పుల హెచ్చరిక

కాకినాడ సిటీ: ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరికల ప్రకారం గురువారం కాకినాడ జిల్లాలోని 13 మండలాల్లో వడగాడ్పులు వీచే అవకాశం ఉందని కలెక్టర్ జె.నివాస్ విలేకర్లకు తెలిపారు. గండేపల్లి, గొల్లప్రోలు, జగ్గంపేట, కిర్లంపూడి, కోటనందూరు, పెదపూడి, పెద్దాపురం, పిఠాపురం, ప్రత్తిపాడు, రౌతులపూడి, సామర్లకోట, శంఖవరం, ఏలేశ్వరం మండలాల్లో వడగాడ్పులు వీచే అవకాశం ఉందన్నారు. బుధవారం కాకినాడ జిల్లాలో తుని మండలంలో 41.9 డిగ్రీల సెంటీగ్రేడు అధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వెల్లడించారు. ప్రజలు వీలైనంత వరకు ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఇంట్లోనే ఉండాలన్నారు. వృద్ధులు, గర్భిణులు, బాలింతలు తగిన జాగ్రత్తలు తీసుకుని అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ నివాస్ సూచించారు.

బీఎల్‌వోల ద్వారా ఓటర్ స్లిప్‌ల పంపిణీ

కాకినాడ సిటీ: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి జిల్లాలో ఓటర్ స్లిప్‌లు పంపిణీ బీఎల్‌వోల ద్వారా జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జె.నివాస్ బుధవారం తెలిపారు. జిల్లాలోని అన్ని శాసనసభ నియోజకవర్గాల్లో సంబంధిత బీఎల్‌వోలు ఓటరు స్లిప్పులు ప్రతి ఇంటికి వెళ్లి పంపిణీ చేస్తారని, బీఎల్‌వోలు ఇంటికి వచ్చిన తరువాత ఇంటిలో ఉన్న వారు ఓటర్ స్లిప్పులు తీసుకోవడంతో పాటు తమ ఓటు ఏ పోలింగ్ స్టేషన్లో ఉందో విధిగా తెలుసుకోవాలని కలెక్టర్ నివాస్ తెలిపారు. బీఎల్‌వోలు వాటర్ స్లిప్పులు ఇంటికి తీసుకొచ్చిన సమయంలో ఇంటిలో 18 సంవత్సరాలు పైబడిన వారు కుటుంబ సభ్యులు ఉన్నట్లయితే వారికి అందిస్తారని కలెక్టర్ తెలిపారు. ఈ ఓటర్ స్లిప్పులతో పాటు ఏదైనా గుర్తింపు కార్డును ఈ నెల 13వ తేదీన జరిగే పోలింగ్‌కు వచ్చేటప్పుడు విధిగా తీసుకురావాలని, జిల్లాలో ప్రతి ఒక్కరు ఓటు హక్కును విధిగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ నివాస్ కోరారు.

పరిశీలకుల దృష్టికి సమస్యలు : కలెక్టర్

కాకినాడ సిటీ: సార్వత్రిక ఎన్నికలు–2024 నిర్వహణకు సంబంధించి కాకినాడ జిల్లా సాధారణ పర్యవేక్షకులుగా నియమితులైన ఎస్.గణేష్, రాజేష్‌జోగ్‌పాల్, వ్యయపరిశీలకులు సాద్దిక్ అహ్మద్, యోగేష్‌కుమార్, ఎ.ఆషీఫ్‌లకు ఎన్నికలకు సంబంధించి కాకినాడ పార్లమెంటుతో పాటు వ్యయపరిశీలకులు వారు పర్యవేక్షిస్తున్న అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే ప్రతిరోజు ప్రజలు నేరుగా పర్యవేక్షకులకు తెలియజేయవచ్చని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జె.నివాస్ బుధవారం తెలిపారు. జిల్లా జనరల్ అబ్జర్వర్లుగా నియమితులైన ఎస్.గణేష్, కాకినాడ పార్లమెంట్ పరిధిలో తుని, పిఠాపురం, కాకినాడ పట్టణ అసెంబ్లీ నియోజకవర్గాలు పర్యవేక్షిస్తారన్నారు. ఈయన ఫోన్ నంబర్ 8121927111. రాజేష్‌జోగ్‌పాల్ కాకినాడ పార్లమెంటు పరిధిలోని ప్రత్తిపాడు, కాకినాడ రూరల్, పెద్దాపురం, జగ్గంపేట అసెంబ్లీ నియోజకవర్గాలు పర్యవేక్షిస్తారన్నారు. ఈయన ఫోన్ నంబర్ 8121906111.

జిల్లా వ్యయపరిశీలకుల వివరాలు

- సాదిక్ అహ్మద్ కాకినాడ పార్లమెంట్ నియోజకవర్గం, ఫోన్ 8121427111
- యోగేష్‌కుమార్ తుని, ప్రత్తిపాడు, పిఠాపురం, కాకినాడ రూరల్ నియోజకవర్గాలు ఫోన్ నంబర్ 8121857111 – ఎ.ఆషీఫ్ పెద్దాపురం, కాకినాడ పట్టణం, జగ్గంపేట నియోజకవర్గాలు ఫోన్ నంబర్ 8121897111.

సర్కారు అండతో ముందడుగు





ఉప్పాడలో చేయూత మహిళా మార్టు

- సాకారమైన మహిళా సాధికారత
- అభివృద్ధి పథంలో రాష్ట్రంలో తొలి చేయూత మహిళా మార్టు
- వ్యాపారవేత్తలుగా మారిన 44 వేల మంది మహిళా సంఘ సభ్యులు
- ఆర్థికంగా బలోపేతమైన వైనం
- 30 మందికి ఉపాధి, ఏడాదికి రూ 3.50 కోట్ల రికార్డు స్థాయిలో టర్నోవర్

జిల్లాలో మహిళా సంఘాలు 39,195
సంఘాల సభ్యులు 3,91,950
ఏటా బ్యాంకుల నుంచి పొందుతున్న రుణాలు సుమారు రూ. 100 కోట్లు
వ్యాపారాల టర్నోవర్ రూ. 150 కోట్లు

ఉప్పాడ చేయూత మహిళా మార్టు
మహిళా సంఘాలు - 2,410
సభ్యులు - 24,100 మంది
షేర్ ధనం - రూ.44 లక్షలు
బ్యాంకు రుణం - రూ. 19.55 లక్షలు
మొత్తం మార్టు వ్యయం - రూ.63 లక్షలు
నిర్వహణా సిబ్బంది - 30 మంది
టర్నోవర్ - రూ.3.50 కోట్లు

పిఠాపురం: మహిళలు లక్షాధికారులు కావాలని వైఎస్సార్ కలలు కన్నారు. ఆ కలలను సాకారం చేసే దిశలో ఆయన తనయుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముందడుగు వేశారు. మహిళలు ఉన్నత స్థితికి చేరాలని వారికి చేయూతనిస్తూ సంక్షేమ పథకాలలో పెద్దపీట వేశారు. కార్పొరేట్ సంస్థలతో పోటీ పడే శక్తి మహిళలకు ఉందని గమనించిన సీఎం వైఎస్ జగన్ మహిళా సంఘాల సభ్యులను వ్యాపారవేత్తలుగా చేయాలన్న దృక్పథంతో చేయూత మహిళా మార్టుల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఆయన ఆశయానికి అనుగుణంగా ప్రతి మహిళా చేయి చేయి కలిపితే సాధించలేనిది ఏదీ లేదని నిరూపించారు. చిన్న చిన్న వ్యాపారాలతో ప్రారంభమైన వారి ప్రస్థానం కార్పొరేట్ సంస్థలకు దీటుగా మార్కెట్‌లో నిలదొక్కుకుంది. ఏ లక్ష్యంతో అయితే డ్వాక్రా సంఘాలు ఏర్పాటయ్యాయో అందుకు అనుగుణంగా కలిసికట్టుగా మహిళా సాధికారత దిశగా ముందడుగు వేశారు. వీరి సాధికారతకు ప్రభుత్వం చేయూత నివ్వడంతో పెద్ద వ్యాపారానికి కేరాఫ్ అడ్రస్‌గా ఉప్పాడను మార్చేశారు. తీర ప్రాంత గ్రామాలైన ఉప్పాడ, అమీనాబాద, కోనపాపపేట తదితర గ్రామాలలో మహిళలు ఎక్కువ శాతం నిరక్షరాస్యులు కానీ చేయి తిరిగిన వ్యాపారులు. వారి ఆలోచనా శక్తికి పదును పెట్టిన ప్రభుత్వం చేయూత పథకం ద్వారా ఆర్థిక భరోసాను ఇవ్వడంతో వ్యాపార రంగంలో ముందడుగు వేశారు. చేపలమ్మే చేతులు నేడు కార్పొరేట్ వ్యాపారాన్ని అలవోకగా చేసేస్తున్నాయి. లాభాల బాటలో మార్టును నిర్వహిస్తూ సీఎం వైఎస్ జగన్ ఆశయాన్ని నిజం చేస్తున్నారు.

కారు చౌకగా... కల్తీ లేకుండా..
మార్టులో అమ్మే అన్ని నిత్యావసర వస్తువులు ఎక్కువ నాణ్యత ఉండేలా చూస్తున్నారు. ముందుగానే అన్ని ప్రముఖ కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకుని నాణ్యమైన సరకులు మాత్రమే సరఫరా చేసేలా చర్యలు తీసుకున్నారు. నిరుపేదలు కూడా కొనుక్కునేలా ప్యాకెట్లలో కాకుండా విడిగా కూడా అమ్మే ఏర్పాట్లు చేస్తున్నారు. సేంద్రియ పద్ధతిలో పండించిన కూరగాయలు విక్రయిస్తూ రైతులకు మార్కెటింగ్‌లో ఊతమిస్తున్నారు.

వినియోగదారులకు లాభాల్లో వాటా..
రూ.63 లక్షల పెట్టుబడితో ప్రారంభమైన ఈ మార్టులో వార్షిక ఆదాయాన్ని లెక్కించి దానిలో కొంత మహిళా సంఘాల సభ్యులకు పంచి, మిగిలిన వాటాలో వచ్చే ఆదాయాన్ని వినియోగదారులకు వర్తింపజేసి దాని ద్వారా తక్కువ ధరకు సరకులు అందిస్తున్నారు. దీంతో వివిధ మార్టుల్లో కంటే ఇక్కడ తక్కువ ధరలకు నిత్యావసర వస్తువులు అందిస్తున్నారు. మహిళా సంఘాల కుటుంబాలన్నీ ఈ మార్టుల్లోనే వస్తువులు కొనుగోలు చేస్తున్నారు. సరకుల కొనుగోలుకు అంతర్జాతీయ వ్యాపార సంస్థల సహకారం తీసుకోవడంతో మంచి నాణ్యత గల సరకులు ఈ మార్టులో అందిస్తున్నారు.

రూ.200 పెట్టుబడితో అతి పెద్ద భాగస్వామ్యంతో..
చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ ఆర్థికంగా నిలదొక్కుకున్న మహిళలు అంతా ఒక్కటయ్యారు. ఏకంగా 44 వేల మంది ఒక వ్యాపార సంస్థగా మారారు. వారందరికీ కావాల్సిన నిత్యావసర వస్తువులు అతి తక్కువ ధరకు లభించడమే కాకుండా ఇతరులకు అందించడానికి సరికొత్త వ్యాపారానికి నడుం బిగించారు. రిటైల్ రంగంలోకి అడుగుపెట్టిన వీరు మార్టు నిర్వహణ చేపట్టారు. ఒక్కో సభ్యురాలు రూ.200 పెట్టుబడితో ఏకంగా రూ.44 లక్షలు అతి పెద్ద పెట్టుబడిని సమకూర్చుకుని అందరికీ అందుబాటులో ఉండే మార్టును ఏర్పాటు చేసి వ్యాపారంలో విజయం సాధించారు.

ప్రభుత్వ చేయూతతో పెరిగిన పరిశ్రమలు
మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం మహిళా సంఘాలను ఏర్పాటు చేసింది. ఈ సంఘాలకు చేయూతగా స్త్రీ నిధి, కమ్యూనిటీ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ (సీఐఎఫ్), నేషనల్ రూరల్ లైవ్లీహుడ్ (ఎన్ఆర్ఎల్ఎం), వంటి పథకాల ద్వారా మహిళా సంఘాలకు ఆర్థిక చేయూతనిస్తోంది. దీంతోపాటు బ్యాంకు లింకేజ్ కల్పించడంతో చిరు వ్యాపారాలు సైతం అనతి కాలంలోనే పెద్ద వ్యాపారాలుగా పరిణితి చెందుతున్నాయి.

సదవకాశాన్ని వినియోగించుకున్నాం



ప్రభుత్వం మాకు చేయూత నిచ్చి మేము ఆర్థికంగా అభివృద్ధి సాధించడానికి ఇస్తున్న ప్రోత్సాహకాన్ని సద్వినియోగం చేసుకున్నాం. మహిళా మార్టు ఏర్పాటు మాకు ఒక వరంగా మారింది. ఇది అందరికీ ఎంతో మేలు చేస్తుంది. ఇటు మా సంఘాలను బలోపేతం చేయడంతో పాటు రాష్ట్రానికి ఆదర్శంగా మారింది. దీనిని రాష్ట్రంలో ఒక పెద్ద వ్యాపార సంస్థగా మార్చి ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నాం. ఇప్పటికే మంచి టర్నోవర్ సాధించాం. మరింత వ్యాపారం చేసే విధంగా కృషి చేస్తున్నాం.

– ధోని నిర్మల, చేయూత మహిళా మార్టు చీఫ్ ప్రమోటర్, ఉప్పాడ

మంచి ఉపాధి ఇచ్చారు



నా పేరు సుంకర వీర దుర్గ. మాది యు.కొత్తపల్లి. నా భర్త తాతాజీ సంపాదన మీదే మా కుటుంబం ఆధారపడేది. ఆయన సంపాదనతో మా కుటుంబం గడవడం కష్టంగా మారగా నేను ఉద్యోగం చేయాలని ప్రయత్నించినా దూర ప్రాంతం వెళ్లి చేయడం కష్టంగా మారి నిస్సహాయంగా ఉన్న తరుణంలో ఉప్పాడలో ఏర్పాటు చేసిన మహిళా మార్టులో ఉద్యోగం ఇచ్చారు. సేల్స్ గర్ల్‌గా పని చేస్తూ నా కుటుంబానికి ఆసరాగా నిలిచాను. మాలాంటి మరెందరికో ఉపాధి లభించింది. అందరూ మహిళలే కావడంతో ఆనందంగా పని చేసుకుంటున్నాను.

– సుంకర వీర దుర్గ, సేల్స్ గర్ల్, ఉప్పాడ చేయూత మహిళా మార్టు

మాకు చేయూతనిచ్చింది



నా పేరు మత్సా శిరీష. మాది కొత్తపల్లి మండలం యండపల్లి. మాది నిరుపేద కుటుంబం. నేను కొంత వరకు చదువుకుని మానేశాను. ఏదో ఒక పని చేసి మా నాన్నకు చేదోడుగా ఉండాలని భావించినా ఉద్యోగం దొరకని పరిస్థితిలో ఉండిపోయాను. అలాంటి పరిస్థితుల్లో మా గ్రామానికి దగ్గరలోనే ఉప్పాడలో ఏర్పాటు చేసిన మహిళా మార్టులో సభ్యులు నాకు మంచి అవకాశం కల్పించారు. ఇప్పుడు నా కాళ్ల మీద నేను నిలబడడమే కాకుండా మా కుటుంబానికి చేయూతగా నిలిచాను. ఇదంతా సీఎం జగనన్న ఇచ్చిన తోడ్పాటుతో ఏర్పాటు చేసిన మహిళా మార్టు వల్లే సాధ్యమైంది.

– మత్సా శిరీష, సేల్స్ గర్ల్, ఉప్పాడ చేయూత మహిళా మార్టు

లక్ష్యాన్ని సులువుగా సాధించారు



రాష్ట్రంలో తొలి సారిగా ఏర్పాటు చేసిన చేయూత మహిళా మార్టు మంచి ఫలితాలను సాధిస్తోంది. మహిళలందరు ఒక్క తాటిపైకి వచ్చి పూర్తి సహకారం అందించుకుని మార్టు నిర్వహణలో విజయం సాధించారు. కేవలం ఒక్క ఏడాదిలోనే రూ 3.50 కోట్ల టర్నోవర్ సాధించడం ద్వారా లక్ష్యాన్ని సులువుగా చేరుకున్నారు. ప్రస్తుతం మంచి లాబాల్లో నిర్వహిస్తు మిగిలిన మార్టులకు ఆదర్శంగా నిలిచారు. ఉప్పాడ మార్టులో 30 మందికి ఉపాధి సైతం కల్పించడంతో ఆదరణ బాగుంది. సీఎం వైఎస్ జగన్ మహిళా సాదికారతకు ఇస్తున్న ప్రాధాన్యతను ఈ మార్టు రుజువు చేస్తుంది.

– శ్రీరమణి, గ్రామీణాభివృద్ధి శాఖ పీడీ, కాకినాడ జిల్లా

వైఎస్సార్ సీపీ విజయంతో పిల్లలకు బంగారు భవిష్యత్తు

- పదిరోజులు కష్టపడండి వచ్చేది రామరాజ్యమే
- ముద్రగడ పద్మనాభం



కిర్లంపూడిలో ముద్రగడను కలిసిన తోట నరసింహం, జగ్గంపేట నియోజకవర్గ ప్రజలు

కిర్లంపూడి: వైఎస్సార్ సీపీ విజయంతోనే యువతకు బంగారు భవిష్యత్తు ఉంటుందని కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం అన్నారు. జగ్గంపేట ఎమ్మెల్యే అభ్యర్థి తోట నరసింహం, పిఠాపురం, జగ్గంపేట, ప్రత్తిపాడు నియోజకవర్గాల నుంచి ఎస్టీ, ఎస్సీ, బీసీ, ఓసీ కులాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో కిర్లంపూడిలోని ముద్రగడ నివాసానికి తరలివచ్చి ఆయనను, యువ నాయకుడు గిరిబాబును బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముద్రగడ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయం సాధించి రాష్ట్రాభివృద్ధి, యువతకు ఉపాధి కల్పించడంతో పాటు నిరుపేదల ఆర్థికాభివృద్ధికి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేస్తారన్నారు. నిరుపేదల కష్టాలు తెలుసుకుని దేశంలో ఎక్కడాలేని విధంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. సినిమా యాక్టర్ల మోజులో పడి యువత బంగారు భవిష్యత్‌ను పాడుచేసుకోకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలన్నారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే యువత ఉపాధి కల్పనకు సబ్సిడీతో కూడిన చిన్నచిన్న పరిశ్రమలు నెల్పడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కాకినాడ ఎంపీగా పోటీ చేస్తున్న చలమలశెట్టి సునీల్‌ను, పిఠాపురం, జగ్గంపేట, ప్రత్తిపాడు ఎమ్మెల్యేలుగా పోటీ చేస్తున్న వంగా గీత, తోట నరసింహం, వరుపుల సుబ్బారావును అఖండ మెజార్టీతో గెలిపించి, మళ్లీ వైఎస్ జగన్‌ను ముఖ్యమంత్రి చేయాలని అభ్యర్థించారు. తోట నరసింహం మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ విజయానికి ముద్రగడ పద్మనాభం చేస్తున్న కృషికి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యేగా గెలిపొందిన వెంటనే ముద్రగడ పద్మనాభం చెప్పిన విధంగా యువతకు ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జగ్గంపేట ఎమ్మెల్యేగా తనను, కాకినాడ ఎంపీగా చలమలశెట్టి సునీల్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. గణేశుల రాంబాబు, గౌతు స్వామి, గణేశుల లచ్చబాబు, తోట అయ్యన్న పాల్గొన్నారు.

ఈవీఎంల ర్యాండమైజేషన్



రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ర్యాండమైజేషన్ నిర్వహిస్తున్న కలెక్టర్ నివాస్

కాకినాడ సిటీ: సాధారణ ఎన్నికలు–2024 నిర్వహణలో భాగంగా ఈవీఎంల రెండో దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను బుధవారం కలెక్టరేట్ ఎన్ఐసీ సెంటర్‌లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జె.నివాస్, జిల్లా పరిశీలకులు ఎస్. గణేష్, రాజేష్‌జోగ్‌పాల్, జిల్లాలోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, కాకినాడ పార్లమెంటు స్థానానికి పోటీ చేస్తున్న వివిధ పార్టీల అభ్యర్థులు, అభ్యర్థుల సాధారణ ఏజెంట్ల సమక్షంలో నిర్వహించారు. కాకినాడ పార్లమెంట్, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి రెండో దశ ఈవీఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియను ముందుగా కలెక్టర్ నివాస్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. అనంతరం ర్యాండమైజేషన్‌లో ఆయా నియోజకవర్గాలకు సంబంధించి పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన ఈవీఎంలు, వీవీ ప్యాడ్‌ల వివరాలు జిల్లా కలెక్టర్ వివరించారు. భారత ఎన్నికల సంఘం రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనలకు అనుగుణంగా జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల సమక్షంలో రెండో ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టామన్నారు. రెండో దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ ద్వారా కాకినాడ జిల్లాలో ఉన్న 1,640 పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలు, వీవీప్యాట్స్ కేటాయించామన్నారు. కాకినాడ జిల్లాలో నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు సహకరించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులను కలెక్టర్ నివాస్ కోరారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి డి తిప్పేనాయక్, జిల్లా ఆడిట్ అధికారి, నోడల్ అధికారి వై సురేష్, మైనారిటీ వెల్ఫేర్ అధికారి, ఈవీఎంల నోడల్ అధికారి ఎం సునీల్‌కుమార్, ఎన్ఐసీ ఐటీ డైరెక్టర్ సీహెచ్ సుబ్బారావు, రాజకీయ పార్టీల ప్రతినిధులు రావూరి వెంకటేశ్వరరావు, రంబాల వెంకటేశ్వరరావు, గదుల సాయిబాబా, సుబ్బారావు అప్పారావు, ఏనుగుపల్లి కృష్ణ, తంగెళ్ల శ్రీనివాసు, పసుపులేటి భూషణం, సుధావీరగణేష్, దోనం నీలకంతం పాల్గొన్నారు.

4 నుంచి 7 వరకు పోస్టల్ బ్యాలెట్

- కాకినాడలో ఫెసిలిటేషన్ సెంటర్
- ఆర్వో వెంకటరావు వెల్లడి

కాకినాడ: కాకినాడ జిల్లాలో వివిధ నియోజకవర్గాల్లో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిటీ పరిధిలోని ఓటర్లు పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్, రిటర్నింగ్ అధికారి జె.వెంకటరావు తెలిపారు. సదరు ఉద్యోగులు ఫారం–12/12డి దరఖాస్తు చేసుకుని ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఈ నెల 4 నుంచి 7వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పించినట్టు ఆయన తెలిపారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను బుధవారం ఆయన సంబంధిత సిబ్బందితో సమీక్షించారు. కాకినాడ పీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విధుల్లో ఉన్న సిబ్బంది కోసం ఫెసిలిటేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేశామన్నారు. పీవో, ఏపీవోలకు మే 4వ తేదీన, ఓపీవోలకు 5, 6 తేదీలలో ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చునన్నారు. ఆయా తేదీలలో ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఫెసిలిటేషన్ సెంటర్ పనిచేస్తుందన్నారు. ఫారం –12/12బి ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్వో కోరారు.

రియల్ హీరో... రియల్ ఫైటర్ జగన్

రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణ





సమావేశంలో మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణ, హాజరైన మత్స్యకారులు

పిఠాపురం,కొత్తపల్లి: ప్రజాక్షేత్రంలో ప్రజల పక్షాన నిలబడి సమస్యలను పరిష్కరిస్తూ వారికి ఉపయోగపడే విధంగా పరిపాలనా నిర్ణయాలు తీసుకునే వ్యక్తే రియల్ హీరో... అదెవరయ్యా అంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరే అని రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణ అన్నారు. కాకినాడ జిల్లా కొత్తపల్లి మండలం ఉప్పాడలో బుధవారం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వంగా గీత ఆధ్వర్యంలో నిర్వహించిన మత్స్యకార ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తాత్కాలికంగా వృత్తిపరంగా తెర ముందుకు వచ్చి హీరోల్లా నటించినవారు ఎవరు ప్రజా క్షేత్రంలో నిలబడలేరన్నారు. వాళ్లు ఎప్పుడు గాజుపెట్టెలో బొమ్మలాగే ఉంటారు. ప్రజా క్షేత్రంలో రాణించలేరు, ప్రజల సమస్యలు పరిష్కరించలేరన్నారు. అందుకే వాళ్లు ఎట్టి పరిస్థితుల్లోను విజయం సాధించలేరన్నారు. ప్యాకేజీలతో రావడం కాదు ప్రజా సమస్యలపై పట్టు ఉండాలని, తెర వెనుక నటించేవారు ప్రజాక్షేత్రంలో పనికిరారని ఆయన జనసేన అధినేత పవన్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రిగా రావాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుకుంటున్నారని అన్నారు. సీఎం వైఎస్ జగన్ అతి తక్కువ కాలంలో అన్ని ప్రాంతాల్లో ఫిషింగ్ హార్బర్లు నిర్మించి చూపించారన్నారు. మత్స్యకారుల జీవన విధానంలో మార్పులు తెచ్చే అనేక పథకాలను ప్రవేశ పెట్టి అమలు చేసిన ఏకైక సీఎం వైఎస్ జగన్ అన్నారు. మత్స్యకారులు ఆర్థికంగా ఎదిగేలా కృషి చేయడమే కాకుండా రాజకీయంగా తలెత్తుకుని ధైర్యంగా తిరిగేలా చేశారన్నారు. డీజిల్ సబ్సిడీ పెంపు, హార్బర్ల నిర్మాణం, వేట నిషేధ పరిహారం ఇచ్చారన్నారు. ఒక మత్స్యకార కుటుంబానికి చెందిన తన లాంటి వారికి ఏకంగా రాజ్యసభలో అడుగు పెట్టే అవకాశం కల్పించి మత్స్యకారులకు ఉన్నత స్థానాన్ని ఇచ్చి గతంలో కంటే ఎంతో మెరుగైన సంక్షేమాన్ని అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మత్స్యకారులు అంతా అండగా ఉండాలని పిలుపు నిచ్చారు.

యువత ఉపాధికి ప్రాధాన్యం : ఎంపీ అభ్యర్థి సునీల్
కాకినాడ ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్ మాట్లాడుతూ కాకినాడ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో 400 గ్రామాలను రూ.400 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేయడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా యువతను ప్రోత్సహించడానికి రూ.100 కోట్లతో ప్రత్యేక నిధి ఏర్పాటు చేసి యువత పరిశ్రమలు స్థాపించి ఆర్థికంగా నిలబడడానికి చేయూతనిస్తానన్నారు. రూ.40 కోట్లతో పరిశ్రమలు ఏర్పాటు చేసి ఏటా 5 వేల మందికి ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానన్నారు. అభివృద్ధి, సంక్షేమం కోసం తనను గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. ఎమ్మెల్యే అభ్యర్థి వంగా గీత మాట్లాడుతూ గతంలో తాను ఎమ్మెల్యేగా పని చేసినప్పటి నుంచి మత్స్యకారులకు అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేశానని, మళ్లీ అవకాశం కల్పిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. పిలిస్తే పలికే విధంగా ఎల్లప్పుడూ అందరికీ అందుబాటులో ఉండే తనను ఆశీర్వదించాలని ఆమె మత్స్యకారులను కోరారు. గతంలో ఎప్పుడూ జరగని విధంగా తీర ప్రాంతాన్ని సీఎం వైఎస్ జగన్ అభివృద్ధి పథంలో నడిపించారని ఆమె అన్నారు. ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ మాట తప్పని, మడమ తిప్పని నాయకుడు సీఎం వైఎస్ జగన్ అయితే మాట ఇవ్వక పోయినా కష్టం అంటే తానున్నానంటూ పలికే వంగా గీతను, అందరికీ చేదోడువాదోడుగా ఉండే సునీల్‌ను గెలిపించుకోవాలని ఆమె కోరారు. ఎమ్మెల్యే పెండెం దొరబాబు మాట్లాడుతూ ఎక్కువ మెజార్టీతో వంగా గీతను ఎమ్మెల్యేగా, సునీల్‌ను ఎంపీగా గెలిపించాలని కోరారు. మత్స్యకార నేతలు కారే శ్రీనివాస్, ఉమ్మిడి జాన్, నక్కా మణికంఠ, కంబాల లక్ష్మణ్, జడ్పీటీసీ సభ్యుడు గుబ్బల తులసీకుమార్ పలువురు మత్స్యకార నేతలు, వైఎస్సార్ సీపీ నేతలు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఆసుపత్రుల్లో ఫైర్ సేఫ్టీ ఏర్పాట్ల తనిఖీ



ఆసుపత్రిలో అగ్నిమాపక పరికరాలను పరిశీలిస్తున్న విజయలక్ష్మి బృందం

కాకినాడ క్రైం: కాకినాడలోని పలు ఆసుపత్రుల్లో అగ్నిమాపక పరికరాలను జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు తనిఖీ చేశారు. డీఎంహెచ్ఓ డాక్టర్ నరసింహ నాయక్ ఆధ్వర్యంలో డీఐఓ రత్నకుమార్, ఎస్ఓ విజయలక్ష్మి పర్యవేక్షణలో మూడు రోజుల పాటు నిర్వహించారు. సంజీవని, రవిచంద్ర, బృందావనం, రాఘవ 24, గౌతమి, రమ్య, అరుణ హాస్పిటల్, బెస్ట్ ఆసుపత్రులలో ఈ తనిఖీలు చేసినట్లు విజయలక్ష్మి తెలిపారు. సహాయ గణాంకాల అధికారి వీఎస్ వర్మ, ఉప గణాంకాధికారి గిరి గణేష్ పాల్గొన్నారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరి మృతి

తుని: స్థానిక జీఆర్పీ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు మృతి చెందారని ఎస్సై ఎస్‌కే అబ్దుల్ మారూఫ్ తెలిపారు. బుధవారం అందిన సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించామన్నారు. అనకాపల్లి జిల్లా గుల్లిపాడు - నర్సీపట్నం మధ్యలో గుర్తు తెలియని రైలు నుంచి జారిపడి ఒక వ్యక్తి (సుమారు 35 ఏళ్లు) మృతి చెందాడు. అతడి ఒంటిపై ఎరుపు రంగు కట్ బనియన్, కాఫీ పొడి రంగు ఫుల్ ప్యాంట్ ఉన్నాయి. అలాగే ఉప్పాడ రైల్వే గేటు సమీపంలో పట్టాలు దాటుతుండగా గుర్తు తెలియని రైలు ఢీకొనడంతో సుమారు 22 ఏళ్ల యువకుడు మృతి చెందాడు. గ్రీన్ కలర్ ఫుల్ హ్యాండ్స్ చొక్కా, జీన్ ప్యాంట్ ధరించాడు. రెండు కేసుల్లో మృతుల వివరాలు తెలియలేదని, దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

స్మార్ట్ ఫోన్లకూ సన్‌స్ట్రోక్



- ఎండ తగిలితే నష్టమే
- వేసవి నేపథ్యంలో జాగ్రత్తలు అవసరం

కాకినాడ సిటీ: వేసవి నేపథ్యంలో ఎండలు మండిపోతున్నాయి. ఉదయం పది గంటలు దాటితే సూర్యుడు తన ప్రతాపం చూపిస్తున్నాడు. సాయంత్రం ఐదు గంటల వరకూ ఎండ తీవ్రత తగ్గడం లేదు. అధిక ఉష్ణోగ్రతల నుంచి కాపాడుకోవడానికి మనం అనేక జాగ్రత్తలు తీసుకుంటున్నాం. అయితే మనం వాడే ఎలక్ట్రానిక్స్ పరికరాల సంగతి ఏమిటి. ముఖ్యంగా స్మార్ట్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, ఇతర ఎలక్ట్రానిక్స్ పరికరాలకు కూడా ఎండ వల్ల నష్టం జరుగుతుంది. వాటిని కూడా ఎండ నుంచి కాపాడుకోవడం చాలా అవసరం. భానుడి కిరణాలు ఎలక్ట్రానిక్ వస్తువులను పూర్తిగా నష్టపరుస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎక్కువ సమయం ఎండలో ప్రయాణం చేసేవారి స్మార్ట్ ఫోన్లలో అనేక సమస్యలు ఏర్పడుతున్నాయని, వాటి విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు.

ఎండలో ఉంటే చేటు

స్మార్ట్ ఫోన్‌ను ఎక్కడైనా, ఎలాగైనా ఉపయోగించవచ్చు అనుకోవడం పొరపాటే. తక్కువ ఉష్ణోగ్రతలనే ఎలక్ట్రానిక్ పరికరాలు భరిస్తాయి. అధిక ఉష్ణోగ్రతలను తట్టుకోలేవు. సాధారణంగా ఫోన్‌ను ఎక్కువగా వాడితే వేడెక్కిపోతుంది. ఇక వేసవి ఎండ వాటిపై పడితే మరింత చేటు కలుగుతుంది. ముఖ్యంగా బ్యాటరీపై ప్రభావం పడుతుంది. స్క్రీన్‌పై పగుళ్లు ఏర్పడే అవకాశం ఉంది. ఫోన్‌లోని ప్రాసెసర్లు వేడిని తట్టుకోలేవు. ఉష్ణోగ్రత పెరిగినప్పుడు వాటి పనితనం తగ్గిపోతుంది. ఆ సమయంలో ఎక్కువ బ్యాటరీ శక్తి ఖర్చువుతుంది. బయటి ఎండలకే తట్టుకోలేకపోతున్న సమయంలో స్మార్ట్ ఫోన్లను ఎక్కువ సమయం బిగుతైన జేబులలో దాచుకోవడం తగదు.

వేడి ఎక్కువైతే..

- స్మార్ట్ ఫోన్లపై ఎక్కువ సేపు ఎండ పడితే స్క్రీన్‌పై ఉండే సన్నని ద్రవ పొరలు కరుగుతాయి. దాని వల్ల ఫిక్సల్ దెబ్బతిని అద్దంపై పగుళ్లు వచ్చే ప్రమాదం ఉంది.
- ల్యాబ్‌టాప్, ట్యాబ్లెట్లు, స్మార్ట్ ఫోన్లను తప్పనిసరిగా నీడలో ఉండి ఉపయోగించాలి. వాటిని చేతిలో పట్టుకోవడం, వాహనంపై ఉంచడం తగదు.
- బ్లూటూత్ లొకేషన్ సర్వీసెస్, జీపీఎస్, వైఫై వంటి అంతర్గతంగా పనిచేసే అప్లికేషన్లను బంద్ చేయాలి.
- అనవసర సమయాల్లో స్మార్ట్ ఫోన్లను ఏరోప్లేన్ మోడ్‌లో పెట్టడం ఉత్తమం. దానివల్ల కొంత వరకు ఫోన్ చల్లబడే అవకాశం ఉంది.
- అపరిమితంగా ఫోన్ వేడెక్కినట్లు ఫోన్‌లో హెచ్చరిక వస్తే వెంటనే దాని బ్యాటరీని వేరు చేయాలి. లేకపోతే పూర్తిగా బంద్ చేయాలి.
- ఎండలో నిలబడినప్పుడు, ప్రయాణిస్తున్నప్పుడు గ్రాఫిక్స్‌తో కూడిన ఆటలు, జీపీఎస్ ద్వారా సూచికలు తీసుకోవడం, అంతర్జాలాన్ని ఉపయోగించడం చేయకూడదు. దాని వల్ల ప్రాసెసర్‌లో వేడి పెరిగి ఫోన్ పాడైపోతుంది.
- ఎలక్ట్రానిక్ పరికరాలను ఎండలో నిలిపిన కారులో వదిలేసి వెళ్లకూడదు. వెంట తీసుకెళ్లడం మంచిది.
- సెల్‌ఫోన్ ఏరోప్లేన్ మోడ్‌లో ఉంచినా, పూర్తిగా బంద్ చేసినా ఎక్కువ వేడితో ఉన్నప్పుడు మాత్రం చార్జింగ్ చేయకూడదు. అప్పటికే వేడిగా ఉండే బ్యాటరీ అదనంగా తోడయ్యే ఉష్ణాన్ని భరించలేక పాడైపోతుంది.

ఎన్నికల పోలింగ్‌లో ఏజెంట్లే కీలకం

- దొంగ ఓటర్లను గుర్తించే అవకాశం
- వివిధ రాజకీయ పార్టీల తరఫున నియామకం

కాకినాడ సిటీ: ఎన్నికల్లో పోలింగ్‌లో ఏజెంట్లదే కీలకపాత్ర. పోలింగ్ బూత్‌లో ఉన్న ఏజెంట్లందరూ ఒక్కటైపోతే దొంగ ఓటర్లు సులువుగా వేసుకునే అవకాశం ఉంది. అందుకే వివిధ పార్టీల నుంచి పోటీ చేసే అభ్యర్థులు పోలింగ్ కేంద్రంలో తమ తరఫున పనిచేసే ఏజెంట్ల విషయంలో చాలా అప్రమత్తంగా ఉంటారు. ఎవరైతే పార్టీకి విధేయులుగా ఉంటారో వారినే నియమిస్తారు. దొంగ ఓట్లు వేసే వారిని అడ్డుకోవడం, ఒకవేళ దొంగ ఓటు వేయడానికి ఎవరైనా వస్తే వారిని గుర్తించి పోలింగ్ అధికారులకు తెలియజేయడం వంటివి చేస్తుంటారు. ఓటర్లను పోలింగ్ ఏజెంట్లు గుర్తించిన తరువాతే ఓటు వేసేందుకు పోలింగ్ సిబ్బంది అనుమతిస్తారు. వాస్తవంగా ప్రతి పోలింగ్ స్టేషన్‌లోనూ అభ్యర్థుల తరఫున ఏజెంట్లను నియమించుకునేందుకు ఎన్నికల సంఘం అనుమతిస్తుంది. ఇందుకు ముందస్తుగా వారి వివరాలను ఎన్నికల అధికారులకు అందజేయాలి. ఆ తర్వాత ఎన్నికల అధికారి ఫొటో గుర్తింపు కార్డు ఇస్తారు. గతంలో ఎన్నికల అధికారులు ఫొటోలు లేకుండా గుర్తింపు కార్డులు మంజూరు చేసేవారు. ఒకరి తరఫున మరొకరు ఏజెంట్లుగా వ్యవహరించే అవకాశం ఉన్నందున ఎన్నికల అధికారులు ఫొటో గుర్తింపు కార్డులను ఇస్తున్నారు.

ఎవరు అర్హులంటే..

- పోలింగ్ ఏజెంట్‌గా వ్యవహరిస్తున్న వ్యక్తి పోలింగ్ కేంద్రంలోగానీ ఆ పరిధిలో ఉండే గ్రామంలో గానీ ఓటరై ఉండాలి.
- ఓటు హక్కు లేని వారిని నియమించరు.
- పోలింగ్ కేంద్రంలో ఓటు వేయడానికి వచ్చే వారిని గుర్తించేందుకు మాత్రమే ఏజెంట్లను నియమిస్తారు. అంతేకానీ వారికి ఎటువంటి అధికారాలు ఉండవు.
- పోలింగ్ ఏజెంట్‌గా ఉన్నవారు పోలింగ్ కేంద్రంలో ఎటువంటి ప్రచారం చేయకూడదు.
- ఏదైనా పార్టీ తరఫున కేంద్రంలో ప్రచారం చేస్తున్నట్లు పోలింగ్ సిబ్బంది గమనిస్తే ముందుగా హెచ్చరించి తర్వాత బయటకు పంపిస్తారు.
- ప్రతి పోలింగ్ కేంద్రంలో ఒక అభ్యర్థికి ఇద్దరు చొప్పున ఏజెంట్లను నియమించుకునే వీలుంది.
- ఇద్దరు ఏజెంట్లు ఒకేసారి ఉండేందుకు అనుమతించరు.
- లోక్‌సభ అభ్యర్థి తరఫున ఇద్దరు, అసెంబ్లీ ఎన్నికల అభ్యర్థి తరఫున ఇద్దరు చొప్పున ఏజెంట్లను నియమిస్తారు.
- ఏజెంట్లు పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల జాబితాను చూడాల్సి ఉంది.

నియామకం ఇలా..

ప్రతి అభ్యర్థి తమకు నమ్మకమైన వారిని ఆధార్ కార్డు, మొబైల్ నెంబరుతో పాటు ఓటరు జాబితాలోని సీరియర్ నంబర్‌ను తీసుకొని ముందుగా పార్టీ కార్యాలయాలకు పంపిస్తారు. అక్కడ నుంచి అనుమతి వచ్చిన తరువాత ఎన్నికల అధికారులకు ఆ జాబితా అందజేస్తారు. వారి పరిశీలన అనంతరం ఎన్నికల అధికారులు ప్రత్యేకంగా ఏ పోలింగ్ స్టేషన్‌లో ఏజెంట్‌గా వ్యవహరించాలి? అనే వివరాలతో గుర్తింపు కార్డును మంజూరు చేస్తారు. ఒక పోలింగ్‌స్టేషన్‌కు సంబంధించి గుర్తింపు కార్డు పొంది మరో కేంద్రంలో ఏజెంటుగా వ్యవహరించేందుకు అనుమతించరు.

విద్యా కానుక -5 ప్రణాళికపై సమీక్ష



ఎంఈఓలతో సమీక్షిస్తున్న డీఈఓ కమలకుమారి

అమలాపురం టౌన్: జిల్లాలోని పాఠశాలల్లో విద్యా కానుక - 5 అమలు చేసేందుకు సిద్ధం చేసిన ప్రణాళికపై ఎంఈఓలు, జిల్లా విద్యాశాఖాధికారులతో బుధవారం డీఈఓ ఎం.కుమల కుమారి సమీక్షించారు. అమలాపురంలోని సర్ సీవీ రామన్ స్కూలులో జరిగిన జిల్లా ఎంఈఓల సమావేశంలో డీఈఓ మాట్లాడుతూ ఆయా మండలాలకు సంబంధించి విద్యా కానుక మండల కమిటీల సభ్యులందరికీ ఇండెంట్ వివరాలపై పూర్తి అవగాహన ఉండాలన్నారు. విద్యా కానుక వస్తువుల సరఫరా సందర్భంగా స్టాక్ రిసీవింగ్ కమిటీలు డెలివరీ చలానా విధిగా తీసుకోవాలన్నారు. సరఫరాకు వచ్చిన వెహికల్ డ్రైవర్ పేరు, ఫోన్ నెంబరు, వెహికల్ నెంబర్ రికార్డు చేసుకోవాలన్నారు. విద్యా కానుక యాప్‌లోని డాష్ బోర్డులో సరఫరా అయిన వస్తువుల వివరాలను తెలియపరచాలని, ఎంఈఓ లాగిన్‌లో వస్తువుల వివరాలను డిస్‌ప్లే చేయాలని సూచించారు. సీఎంఓ బీవీవీ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ జిల్లాలో విద్యా కానుక -5 ప్రణాళిక అమలుకు వివిధ దశలలో విద్యా శాఖాధికారులు సమన్వయంతో పనిచేసినప్పుడే పూర్తిస్థాయి ఫలితాలు వస్తాయన్నారు. సమావేశంలో ఏఎంఓ పిల్లి రాంబాబు, ఏపీఓ డాక్టర్ ఎంఈకే భీమారావు, ఏఐఎస్‌సీ డి.రమేష్‌బాబు పాల్గొన్నారు.

రూ.4.27 లక్షల నిషేధిత సిగరెట్లు స్వాధీనం



నిషేధిత సిగరెట్ ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్న విజిలెన్స్ అధికారులు

కంబాలచెరువు (రాజమహేంద్రవరం): నిషేధిత పొగాకు ఉత్పత్తులను అమ్ముతున్న దుకాణంపై విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు బుధవారం దాడి చేశారు. రాజమహేంద్రవరం కేవీస్వామి రోడ్డులోని మీనాలక్ష్మి ఫ్యాన్సీ జనరల్ గూడ్స్‌పై విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్, రెవెన్యూ, లీగల్ మెట్రోలజీ, కమర్షియల్ టాక్స్ అధికారులు తనిఖీలు చేశారు. దుకాణంలో ఈఎస్ఎస్ఈ ప్రత్యేక బంగారం, ఈఎస్ఎస్ఈ లైట్, డేవిడ్ ఆఫ్ గోల్డ్, డహిల్, డబుల్ హ్యాపీనెస్, మాండ్ గ్రీన్ యాపిల్, మోండ్ స్ట్రాబెర్రీ, లువిన్ చెర్రీ, లువిన్ గ్రేప్, లువిన్ వెనిలా తదితర నిషేధిత సిగరెట్ ప్యాకెట్లను గుర్తించారు. రూ.4,27,240 విలువైన 1,551 సిగరెట్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. షాపు యజమాని సలాది శ్రీనివాసరావు, సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసు నమోదు చేసి మూడో పట్టణ పోలీసులకు అప్పగించారు. నిషేధిత సిగరెట్ ప్యాకెట్లను చెన్నైలో కొనుగోలు చేసినట్టు దుకాణ యజమాని అధికారులకు తెలిపాడు. అలాగే దుకాణంలో స్టాక్‌కు సంబంధించిన ఖాతాల పుస్తకాలు, కొనుగోలు, అమ్మకాల బిల్లులను నిర్వహించడం లేదని అధికారులు గుర్తించారు. తనిఖీల్లో డీఎస్పీ పి.ముత్యాలు నాయుడు, కార్యాలయ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాసరెడ్డి, నాగ వెంకటరాజు, భార్గవ మహేష్, నవీన్, రాజమండ్రి కమర్షియల్ టాక్స్ అధికారి కృష్ణ తాతాజీ, జీవానందం, లోవరాజు, వలీ, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం కేసుల్లో 12 మంది అరెస్ట్



ముక్కామల చెక్‌పోస్టును తనిఖీ చేసి, పోలీసు అధికారులకు సూచనలు చేస్తున్న జిల్లా పోలీస్ అబ్జర్వర్ చంద్రకాంత్

అమలాపురం టౌన్: సార్వత్రిక ఎన్నికల సందర్భంగా జిల్లా పోలీసు శాఖ, ఎస్ఈబీ, ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ నిఘా బృందాలు బుధవారం అక్రమ మద్యం నిల్వలకు సంబంధించి 12 కేసులు నమోదు చేసి, 12 మందిని అరెస్ట్ చేశాయి. జిల్లా ఎస్పీ సుసరాపు శ్రీధర్, ఏఎస్పీ ఎస్ ఖాదర్ బాషా ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా దాడులు, తనిఖీలు విస్తృతంగా జరుగుతున్నాయి. ఈ దాడుల వివరాలను జిల్లా ఎస్పీ కార్యాలయం బుధవారం రాత్రి విడుదల చేసిన ఓ ప్రకటనతో వివరించింది.

- జిల్లాలో నమోదైన 12 కేసులకు సంబంధించి అరెస్ట్ అయిన 12 మంది వ్యక్తుల నుంచి 6 నాన్ డ్యూటీ పెయిడ్ మద్యం సీసాలు, 130 డ్యూటీ పెయిడ్ మద్యం సీసాలు, 29.61 లీటర్ల ఇండియన్ మేడ్ లిక్కర్‌ను స్వాధీనం చేసుకున్నారు.
- రావులపాలెం పోలీసు స్టేషన్ పరిధిలో పేకాట ఆడుతున్న తొమ్మిది మందిని అరెస్ట్ చేసి, వారి నుంచి రూ.23,100 సీజ్ చేశారు.
- అంబాజీపేట మండలం ముక్కామల సెంటర్‌లో ఏర్పాటైన ఎస్ఎస్‌టీ చెక్ పోస్టును జిల్లా పోలీసు అబ్జర్వర్ ఎంపీ చంద్రకాంత్ తనిఖీ చేశారు.
- పి.గన్నవరం సీఐ డి.ప్రశాంత్ కుమార్, ఎస్సైలతో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద తీసుకోవాల్సిన అదనపు భద్రతా ఏర్పాట్లపై చర్చించారు.

జీజీహెచ్‌లో మత్తు ఇంజెక్షన్ల చోరీ

- నర్సు అప్రమత్తంగా ఉండడంతో పట్టుబడిన దొంగ
- మాదక ద్రవ్యాల బానిసగా నిర్ధారణ



మత్తు ఇంజెక్షన్లు దొంగిలిస్తూ పట్టుబడిన వ్యక్తి

కాకినాడ క్రైం: మాదక ద్రవ్యాలకు బానిసైన ఓ వ్యక్తి కాకినాడ జీజీహెచ్‌లో హల్‌చల్ చేశాడు. జీజీహెచ్‌లోని క్యాన్సర్ వార్డు నుంచి మంగళవారం సాయంత్రం మత్తు కలిగించే యాంటీహిస్టమైన్ రకానికి చెందిన ఫినిరమైన్ మేలియేట్ 22.5 ఎంజీ/ఎంఎల్ ఇంజెక్షన్లను ఎత్తుకెళుతుండగా విధుల్లో ఉన్న నర్సు పట్టుకున్నారు. వెంటనే ఆసుపత్రి సెక్యూరిటీ సిబ్బందికి సమాచారం ఇవ్వగా, వారు అవుట్‌పోస్టు పోలీసులకు అప్పగించారు. నగరానికి చెందిన ఈ 40 ఏళ్ల ఈ వ్యక్తి మాదక ద్రవ్యాలకు బానిసయ్యాడు. ఏవీల్ పేరుతో మార్కెట్‌లో లభ్యమవుతున్న ఫినిరమైన్ ఇంజెక్షన్లను కొనుగోలు చేసి, తనకు తానుగా చేసుకుంటూ మత్తులో తూగేవాడు. అయితే వీటికి వైద్యుడి ప్రిస్క్రిప్షన్ తప్పనిసరి. దీంతో బహిరంగ మార్కెట్‌లో లభ్యం కావడం కష్టతరమైంది. ఈ నేపథ్యంలో జీజీహెచ్‌లో వార్డులపై కన్నుపడింది. వార్డుల్లో కొన్ని రకాల మందులకు ఎటువంటి భద్రత లేకపోవడం ఈ వ్యక్తికి కలిసొచ్చింది. దీంతో ఆసుపత్రిలో కొన్నాళ్లుగా పలు వార్డుల నుంచి ఈ ఇంజెక్షన్లను దొంగతనం చేసేవాడు. ఎట్టకేలకు క్యాన్సర్ వార్డులో నర్సు అప్రమత్తంగా వ్యవహరించడంతో పట్టుబడి పోలీసులకు చిక్కాడు. చాన్నాళ్లుగా జీజీహెచ్‌లో ఇలా ఇంజెక్షన్లను చోరీ చేస్తున్నట్టు పోలీసులకు చెప్పాడు. వివిధ కోణాల్లో విచారించిన పోలీసులు ఆ వ్యక్తికి కౌన్సెలింగ్ నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

6,7 తేదీలలో క్రికెట్ క్రీడాకారుల ఎంపికలు

నాగమల్లితోట జంక్షన్ (కాకినాడ సిటీ): జిల్లా క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలో ఈ నెల 6, 7 తేదీలలో అండర్ 19, 23, సీనియర్ విభాగాల్లో క్రికెట్ క్రీడాకారుల ఎంపికలు నిర్వహిస్తున్నట్లు సంఘ కార్యదర్శి పసుపులేటి సత్యనారాయణ బుధవారం తెలిపారు. స్థానిక రంగరాయ వైద్య కళాశాల క్రీడా ప్రాంగణంలో ఉదయం 8 గంటల నుంచి ఎంపికలు ప్రారంభమవుతాయన్నారు. అండర్ 19 విభాగంలో 2005 తరువాత జన్మించిన వారు అర్హులన్నారు. ఆసక్తి కల క్రీడాకారులు తెల్ల దుస్తులు, తెల్ల బూట్లు, జనన ధ్రువీకరణపత్రాలతో హాజరుకావాలని కోరారు.

6 నుంచి వేసవి క్రికెట్ శిక్షణ శిబిరం

వేసవి క్రికెట్ శిక్షణ శిబిరాలను ఈ నెల 6వ తేదీ నుంచి నిర్వహిస్తున్నట్లు క్రికెట్ సంఘ కార్యదర్శి సత్యనారాయణ తెలిపారు. కాకినాడ జిల్లాకు ఆర్ఎంసీలోనూ, తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించి ఆర్ట్స్ కళాశాలలో బాలురకు, సీజీటీఎం స్కూల్‌లో బాలికలకు, పెద్దాపురంలోని శ్రీ ప్రకాశ్ స్కూలు, అమలాపురం పరిధిలో అంబాజీపేట జెడ్పీ స్కూల్లో శిక్షణా శిబిరాలు జరుగుతాయన్నారు. తొమ్మిదేళ్ల నుంచి, ఆపై వయసున్న వారు అర్హులన్నారు.

కత్తిమండ ప్రతాప్‌కు కన్నడ పురస్కారం



సఖినేటిపల్లి: ఉయ్యూరువారి మెరక గ్రామానికి చెందిన శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ కన్నడ సాహిత్య సంస్థల ఆధ్వర్యంలోని కవి సామ్రాట్ బిరుదుకు ఎంపికయ్యారు. ఈ మేరకు కన్నడ కవి (కథాబిదు ప్రకాశన పబ్లిషర్స్, కన్నడ) పీవీ ప్రదీప్ కుమార్ నుంచి ఆయన సమాచారం వచ్చింది. ఈ విషయాన్ని ప్రతాప్ బుధవారం విలేకరులకు తెలిపారు. శ్రీశ్రీ కళావేదిక టీం ద్వారా తెలుగు, కన్నడ భాషల్లో అందిస్తున్న విశిష్ట సాహిత్య సేవలు, అంతర్జాతీయంగా నిర్వహిస్తున్న సాహిత్య సేవలకు గుర్తింపుగా ద్విభాషా శతాధిక కవి సమ్మేళనంలో భాగంగా కన్నడ సాహిత్య సంస్థలు ఈ పురస్కారానికి తనను ఎంపిక చేశాయన్నారు. హైదరాబాద్‌లోని కర్ణాటక సాహిత్య మందిరంలో ఈ నెల 5వ తేదీన శ్రీశ్రీ కళావేదిక టీం ఆధ్వర్యాన తెలుగు, కన్నడ కవితా గోష్ఠిలో కవి సామ్రాట్ బిరుదును అందుకోనున్నట్టు తెలిపారు.

మోడ్రన్ టీచింగ్ మేథడ్స్‌పై అవగాహన



ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ అతిథులను సత్కరిస్తున్న చైర్మన్ శేషారెడ్డి

బాలాజీచెరువు (కాకినాడ): స్థానిక ఆదిత్య మహిళ డిగ్రీ కళాశాలలో బుధవారం మోడ్రన్ టీచింగ్ మేథడ్స్‌పై ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ నిర్వహించారు. పియర్సన్ మెప్రో లెర్నింగ్ సంస్థ ట్రైనర్ అరుణ్ గణపతి, క్లస్టర్ మేనేజర్ పారా నీతన్, మేనేజర్ సూర్య కుమార్ పాల్గొని టీచింగ్ సెషన్, బోధనా మెళకువలు వివరించారు. విద్యార్థులు ఒత్తిడికి దూరంగా ఉండాలని, దానికి అవసరమైన టెక్నిక్స్ తెలిపారు. ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ శేషారెడ్డి మట్లాడుతూ డిగ్రీ స్థాయిలో విద్యార్థులను ఉద్యోగస్తులుగా మార్చేందుకు శిక్షణ ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బీఈవీఎల్ నాయుడు, ప్రిన్సిపాల్ కరుణ పాల్గొన్నారు.

మద్యం అమ్మకాలపై నిరంతర నిఘా

అమలాపురం టౌన్: ఎన్నికల సందర్భంగా జిల్లాలోని ప్రభుత్వ లిక్కర్ గోడౌన్, మద్యం దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్ల ద్వారా మద్యం అమ్మకాలు, సరఫరా, పారదర్శకంగా జరిగేందుకు పూర్తి స్థాయి నిఘా ఏర్పాటు చేసినట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ డి.శ్రీకాంత్ రెడ్డి, జిల్లా సూపరింటెండెంట్ సీహెచ్ అజయ్‌కుమార్ సింగ్ తెలిపారు. ఎన్నికల్లో మద్యం సరఫరాను నిశితంగా పరిశీలిస్తూ కంట్రోలు రూమ్‌ల ఏర్పాటు ద్వారా ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. జిల్లాలో పలు ప్రభుత్వ మద్యం దుకాణాలను బుధవారం పరిశీలించి, రికార్డులను ఆద్యంతం తనిఖీ చేశారు. డిస్టలరీ నుంచి డిపోకు, డిపో నుంచి ప్రభుత్వ మద్యం దుకాణాలకు, బార్ అండ్ రెస్టారెంట్లకు మద్యంతో వెళ్లే వాహనాలకు జీపీఎస్ ఏర్పాటు చేశారని, దాని ద్వారా కలెక్టర్ కార్యాలయంలోని కంట్రోల్ రూమ్‌తో పాటు విజయవాడలోని తమ శాఖ కమిషనర్ కార్యాలయంలోని కంట్రోలు రూమ్‌కు అనుసంధానం ఉందన్నారు. అమలాపురంలోని లిక్కర్ గోడౌన్, ప్రభుత్వ మద్యం దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్లను సీసీ కెమెరాలతో వెబ్ కాస్టింగ్ ద్వారా కలెక్టర్ కార్యాలయంలోని కంట్రోల్ రూమ్ పర్యవేక్షణ చేస్తుందన్నారు. నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ (ఎన్‌డీపీఎల్), డ్యూటీ పెయిడ్ లిక్కర్ (డీపీఎల్) నిల్వలపై నిరంతర నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు. అక్రమ మద్యం, ఇతర మాదక ద్రవ్యాలపై ఎలాంటి సమాచారం ఉన్నా జిల్లా ఎక్సైజ్ కార్యాలయంలోని కంట్రోల్ రూమ్ 91210 71233, 78939 92996 నంబర్లకు ఫోన్ చేసి తెలపాలని కోరారు. సమాచారం అందించిన వారి పేరు, చిరునామా గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అమలులో లేదు

- రాజకీయ దురుద్దేశంతోనే ప్రతిపక్ష కూటమి దుష్ప్రచారం
- వైఎస్సార్ సీపీ రైతు విభాగం ప్రధాన కార్యదర్శి త్రినాథరెడ్డి



కొవ్వూరి త్రినాథరెడ్డి

రాయవరం: ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను మన రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదని, కేవలం ప్రతిపక్ష కూటమి నాయకులు రాజకీయ దురుద్దేశంతో దుష్ప్రచారం చేస్తున్నారని వైఎస్సార్ సీపీ రైతు విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొవ్వూరి త్రినాథరెడ్డి అన్నారు. రాయవరం మండలం సోమేశ్వరంలో ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను 1989 నుంచి అమలు చేసేందుకు అప్పటి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నించిందన్నారు. అన్ని రాష్ట్రాల్లో దీనిని అమలు చేయాలంటూ ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం కూడా ఆదేశాలు జారీ చేసిందన్నారు. అయితే దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను అమలు చేయడం లేదన్నారు. బీజేపీ ప్రభుత్వం మన రాష్ట్రంపై కూడా ఒత్తిడి తీసుకుని వస్తున్నప్పటికీ, నిరంతరం రైతుల సంక్షేమాన్ని కాంక్షించే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అంగీకరించలేదన్నారు. ఇదే విషయాన్ని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు కూడా పత్రికాముఖంగా స్పష్టం చేసిన విషయాన్ని త్రినాథరెడ్డి గుర్తు చేశారు.

ఆదరణ చూసి ఓర్వలేకే..

త్రినాథరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వస్తున్న ప్రజాదరణను చూసి బెంబేలెత్తిపోతున్న ప్రతిపక్ష పార్టీ నేతలు కేవలం బురద చల్లే ప్రయత్నాల్లో భాగంగానే అసత్య ప్రచారాలకు పాల్పడుతున్నారన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ప్రస్తుతం న్యాయస్థానం పరిధిలో ఉందన్నారు. దీనిని అమలు చేయని విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోర్టుకు అఫిడవిట్ సమర్పించిందన్నారు. ప్రస్తుతం ఈ యాక్ట్‌ను రాష్ట్ర ప్రభుత్వం కెప్ట్ ఇన్ పెండింగ్‌లో పెట్టిందన్నారు. కార్డు-2 వెర్షన్ అప్‌డేషన్‌లో భాగంగా ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఒక మెమోను జారీ చేసిందన్నారు. దాని ప్రకారం 16 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో 135 డాక్యుమెంట్లను ఒక డమ్మీ సాఫ్ట్‌వేర్ ద్వారా ప్రయోగాత్మకంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టారన్నారు. దీని అమల్లో లోపాలను తెలుసుకునేందుకు కేవలం డమ్మీ సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి పర్చారన్నారు. దీన్ని కూడా ప్రతిపక్ష నాయకులు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌కు ముడిపెట్టి తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. దీనిపై ఫేక్ వీడియోలు సృష్టించి ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తూ, ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారన్నారు. రైతులు ఈ విషయాలను గమనించాలన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వమే రాష్ట్రాలకు వెల్లడించినట్లుగా కొద్ది రోజుల క్రితం బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి తెలిపిన విషయాన్ని ప్రస్తావించారు. మన రాష్ట్రంలో ఈ చట్టం అమల్లోకి రాలేదని పురందేశ్వరి వెల్లడించిన విషయాన్ని అన్నదాతలు గమనించాలని సూచించారు.